
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | శుక్రవారం 9 మే 2025 | పేజీలు : 4 | వెల : 3/-



## హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తయితే


# ప్రతి ఎకరాకు సాగునీరు

జూలై 10న నీరు విడుదల చేస్తాం.. పనుల పూర్తికి రూ. 3,873 కోట్లు ఖర్చు

గత పాలకుల నిర్లక్ష్యంతో హంద్రీనీవా ప్రశ్నార్థకం

కూటమి ప్రభుత్వం వచ్చాక శరవేగంగా పనులు

హంద్రీనీవా సుజల స్రవంతి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించినలో సీఎం చంద్రబాబు









**(అంకుశం, ఉరవకొండ, మే 9):**

హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు పనులు పూర్తయితే ప్రతి ఎకరాకూ సాగునీరు అందిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం చాయాపురంలో హంద్రీనీవా సుజల స్రవంతి పనులను శుక్రవారం సీఎం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. జూలై 10న హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా నీటిని విడుదల చేస్తాం. ప్రాజెక్టులో ఫేజ్ – 1, 2 కింద 554 కి.మీ. మేర కాలువ లైనింగ్, వెడల్పు పనులకు రూ.3,873 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ఐదేళ్లు హంద్రీనీవా పనులు ఆగిపోయాయని, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పనులను శరవేగంగా పూర్తి చేస్తోందని అన్నారు. 1996, మార్చి 11వ తేదీన నేను ఉరవకొండ - మిగతా2లో

## గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు రూ.156 కోట్లు

### అధికారుల సమీక్షలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి




**(అంకుశం,అమరావతి, మే 9):**

రాష్ట్రంలోని అన్ని గిరిజన గ్రామాల్లో విద్య, వైద్యం, త్రాగు నీరు, రోడ్లను అభివద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని గిరిజన సంక్షేమం, మహిళా %-% శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. రాష్ట్రంలోని 9 ఐటీడీఏ పీవోలు, ఇతర లైన్ డిపార్ట్ మెంట్ల అధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని మంత్రి శుక్రవారం విజయవాడలోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి మాట్లాడుతూ జూన్ లో స్కూల్స్ ప్రారంభించే నాటికి అన్ని స్కూల్స్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అందుకు మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో రూ. 156 కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించామన్నారు. 4,000 పై చిలుకు గిరిజన గ్రామాల్లోని ప్రజలకు త్రాగు నీరు అందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారని ఇప్పటికే దాదాపు మెజారిటీ గ్రామాల్లో త్రాగు నీరు అందించామన్నారు. గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, - మిగతా2లో

## తక్కువ కాలంలో ఎక్కువ కేసులను పరిష్కారం

### జడ్జి జస్టిస్ కె.మన్మధరావును అభినందించిన చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్




**(అంకుశం,అమరావతి, మే 9):**

అనతి కాలంలోనే అత్యధికంగా 1100 కేసులకు పైబడి పరిష్కరించిన జడ్జి డా.జస్టిస్ కె.మన్మధరావు అని రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ అభినందించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తిగా సేవలు అందజేస్తున్న డా.జస్టిస్ కె.మన్మధరావు కర్ణాటక హైకోర్టుకు బదిలీపై వెళుతున్న సందర్భంగా శుక్రవారం హైకోర్టు మొదటి కోర్టు హాల్లో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ వీడ్కోలు కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మధరావు సేవలను కొనియాడారు. 2021 డిశంబరు 8 న హైకోర్టు జడ్జిగా భాద్యతలు చేపట్టిన వీరికి న్యాయ శాస్త్రము, న్యాయ వత్తిపై ఎంతో పట్టు, అనుభం ఉండటమే కాకుండా మంచి కషి, పట్టుదల, అంకితభావంతో న్యాయ వ్యవస్థకు గణనీయమైన సేవలు అందజేశారని ప్రశంసించారు. స్నేహశీలి, మర్యాదస్థుడు మరియు కష్టపడి పనిచేసే మనస్తత్వం ఉన్న వీరు పరిపాలనా పరంగా, పలు కమిటీల్లో సభ్యులుగా కూడా మంచి సేవలను అందజేశారన్నారు. 2014 లో డా.బి.ఆర్.అంబేద్కర్ జ్ఞాన విజ్ఞాన రత్న అవార్డును పొందిన వీరు న్యాయవ్యస్థలోని అన్ని విభాగాల్లో చట్టపరమైన చతురతలో నైపుణ్యాన్ని ప్రదర్శించారని ప్రశంసించారు. కర్ణాటక హైకోర్టుకు బదిలీపై వెళుతున్న వీరు అంకితభావం సేవలు అందజేస్తూ కర్ణాటక హైకోర్టు ప్రతిష్టను మరింత ఇనుమడింపజేస్తారని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. కర్ణాటక హైకోర్టుకు బదిలీపై వెళుతున్న డా. జస్టిస్ కె.మన్మధరావు మాట్లాడుతూ అందరి సహకారంతో ఎన్నో సంవత్సరాలుగా నిజాయితీ, - మిగతా2లో

## భారత్ - పాక్ వార్.. తెలుగు రాష్ట్రాల్లోని ఆ ప్రాంతాల్లో హైఅలర్ట్

**హైదరాబాద్**

భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ తెలుగు రాష్ట్రాల్లోని 14 ప్రాంతాల్లో హైఅలర్ట్ ప్రకటించారు. తెలంగాణలోని సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, శంషాబాద్ ఎయిర్‌పోర్టు, కూకట్‌పల్లి, నాంపల్లి, హైదరాబాద్ సెంట్రల్ బస్‌స్టేషన్, ట్యాంక్‌బండ్‌తో పాటు ఏపీలోని తిరుమల, విశాఖ ఆర్కే బీచ్, విజయవాడ రైల్వేస్టేషన్, విజయవాడ బస్‌స్టాండ్, ఎంజీ రోడ్‌లో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని కేంద్రం సూచించింది. హైదరాబాద్ అంతా కూడా అలర్ట్ జోన్‌లో ఉంది. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షణ కొనసాగుతోంది. డీజీ స్థాయి అధికారి హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ పర్యవేక్షణలోనే సూచనలు వెళ్తున్నాయి.



# హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తయితే ప్రతి ఎకరాకు సాగునీరు

-మొదటిపేజీ తరువాయి

నియోజకవర్గంలో హంద్రినీవాకు శంకుస్థాపన చేశాను. ప్రియతమ నేత ఎన్టీఆర్ కల హంద్రినీవా. ఆనాడు రాయలసీమకు నీరు లేదు. ఎడారిగా మారిపోతుందని అందరూ చేతులెత్తేశారు. అలాంటి పరిస్థితుల్లో నమ్మకం కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్. మిగులు జలాలు వాడుకునే అవకాశం ఏపీకి ఉందని భావించిన ఎన్టీఆర్ హంద్రినీవా, గాలేరు, నగరి, తెలుగుగంగ వంటి ప్రాజెక్టులు తెచ్చి సీమ దశదిశా మార్చే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత నేను ముఖ్యమంత్రి అయ్యాక సీమకు ఏం చేయాలో అన్నీ చేశాను. రాయలసీమ రాళ్ల సీమ అని చాలామంది అన్నారు. రతనాలసీమ చేస్తానని ఆరోజు చెప్పాను. మొన్నటి ఎన్నికల్లో కూటమికి జిల్లా వాసులు పట్టం కట్టారు. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి కుప్పం వరకూ హంద్రినీవా 770 కిలోమీటర్లు పొడవుంది. ఇది ఆసియాలోనే పొడవైనది. ప్రాజెక్టు పూర్తయితే ఫేజ్%-%1 కింద కర్నూలు జిల్లాలో 77,094, నంద్యాల జిల్లాలో 2,906, అనంతపురం జిల్లాలో 1,18,000 ఎకరాలు... మొత్తం 1,98,000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఫేజ్%-%2 కింద అనంతపురం జిల్లాలో 33,617, సత్యసాయి జిల్లాలో 1,93,383, కడప జిల్లాలో 37,500, చిత్తూరు జిల్లాలో 1,40,000 ఎకరాలు కలిపి మొత్తం 4,04,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఈ నీటితో హార్టికల్చర్ పంటలు వేసుకుంటే రైతాంగం ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఇజ్రాయిల్ దేశంలో అప్పట్లోనే మైక్రో ఇరిగేషన్ తో పంటలు పండించేవారు. ఈ విధానానికి దేశంలో మనమే మొదటిగా శ్రీకారం చుట్టాం. గత ఐదేళ్లలో డ్రిప్ , మైక్రో ఇరిగేషన్ పథకాలు ఇవ్వలేదు. దేశంలోనే 90 శాతం డ్రిప్ ఇరిగేషన్ కు సబ్సిడీ ఇచ్చేది ఏపీ ప్రభుత్వమే . పోలవరం%-%బనకచర్ల పూర్తయితే రాష్ట్ర ముఖచిత్రం మారిపోతుంది. 2 వేల టీఎంసీల నీరు గోదావరి నుంచి సముద్రంలోకి పోతోంది. అందులో 300 టీఎంసీ నీరు మనం తెచ్చుకోగలిగితే రాష్ట్రమంతా సస్యశ్యామలం అవుతుంది. ప్రతి ఎకరాకు నీరు అందుతుంది. రైతులు బంగారం పడిస్తారు. ప్రాజెక్టు కోసం రూ. 81 వేల కోట్లు కావాలి. సంకల్పం ఉంటే అదే దారి చూపుతుంది. పోలవరం నుంచి బనకచర్ల వరకూ



నీరు తెస్తే నా జీవితం సార్ధకమవుతుంది.

**ఉరవకొండకు హామీలు..**

ఉరవకొండకు టెక్స్ టైల్ పార్క్ మజూరు చేస్తున్నాం. గొట్టిపాడు దగ్గర బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తాం. కొట్టాలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేస్తున్నాం. జీడిపల్లి నిర్వాసితులకు వెంటనే పరిహారం అందిస్తాం. 40 వేల ఎకరాల్లో మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు పునరుద్ధరిస్తాం. రామసాగరం బ్రిడ్స్ ,జీడిపల్లి, భైరవారి తిప్ప , పేరూరు సహా అన్నింటికి ప్రాధాన్యత ఇచ్చి పూర్తిచేస్తాం. చాయాపురం గ్రామాభివద్ధికి ప్రభుత్వ పరంగా సహాయం అందిస్తాం.

**పీ4తో పేదరిక నిర్మూలనకు శ్రీకారం**

అభివద్ధి వికేంద్రీకరణ గురించి ఆలోచిస్తున్నాను. పేదరికం నుంచి అందరినీ పైకి తేవాలి. నేను అవకాశాలను ఉపయోగించుకుని అంచెలంచెలుగా ఎదిగాను. సమాజంలో పైకొచ్చిన 10 శాతం మంది కింద స్థాయిలో ఉన్న 20 శాతం మందిని ఆదుకోవాలి. 2029 నాటికి పేదరికం లేని సమాజాన్ని తయారుచేయడం నా లక్ష్యంగా పెట్టుకున్నాను. ఉగాది రోజున పీ4కు శ్రీకారం చుట్టాం అని పేర్కొన్నారు.

**పేద కుటుంబానికి అండగా..**

బంగారు కుటంబానికి ఎంపికైన సాయాపురం గ్రామస్థురాలు పార్వతి మాట్లాడుతూ

నాకు నలుగురు పిల్లలు. వారిలో ముగ్గురు ఆడపిల్లలు. రెండేళ్ల క్రితం కరెంటు షాక్ కొట్టడంతో మా ఆయన ఆరోగ్యం పాడయ్యింది. ఆయన ఏం సంపాదించలేడు. కూలి పనికి వెళ్లి నేనే కుటుంబాన్ని పోషిస్తున్నాను. ఉండటానికి ఇల్లు ఇచ్చి, నా భర్తకు ఉపాధి కల్పించాలని సీఎంను కోరారు. సీఎం వెంటనే స్పందిస్తూ ఇల్లు నిర్మించడంతో పాటు నలుగురు పిల్లలకు ఒకొక్కరికి రూ. లక్ష డిపాజిట్ చేస్తాం. తల్లికి వందనం కింద రూ. 15 వేలు ఇస్తాం. ఆమెకు ఉపాధి, ఆమె భర్తకు ఉద్యోగం ఇచ్చే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. రూ. 5 వేల పెట్టుబడితో వ్యాపారం మొదలుపెట్టి రూ. 250 కోట్ల టర్నోవర్ స్థాయికి ఎదిగిన అనంతయ్య పార్వతి కుటుంబాన్ని ఆదుకుంటానని ముందుకొచ్చారు.

## వీర సైనికుడికి సెల్యూట్

## ఘనంగా నివాళులర్పించిన సీఎం చంద్రబాబు

**(అంకుశం, అనంతపురం, మే 9):** దేశ రక్షణలో భాగంగా పాకిస్థాన్ కాల్పుల్లో జమ్మూ కాశ్మీర్‌లో ప్రాణాలు కోల్పోయిన వీర సైనికుడు మురళీ నాయక్ చిత్రపటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. సీఎం చంద్రబాబు ఉరవకొండ నియోజకవర్గం, చాయాపురం పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి వీర సైనికుడికి సెల్యూట్ చేసి ఘన నివాళులర్పించారు. మురళీ నాయక్ స్వగ్రామం గోరంట్ల మండలం కల్లితండా. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంట మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు పరిటాల సునీత, దగ్గుబాటి ప్రసాద్, అమిలినేని సురేంద్ర, బండారు శ్రావణి తదితరులు పాల్గొన్నారు



## తక్కువ కాలంలో ఎక్కువ కేసులను పరిష్కారం

-మొదటిపేజీ తరువాయి

క్రమశిక్షణ మరియు బలమైన కర్తవ్య భావనతో న్యాయ వ్యస్థకు గణనీయమైన సేవలు అందజేయడం జరుగుచున్నదన్నారు. న్యాయ మూర్తి పదవి గౌరవాన్ని, ప్రతిష్టను ఇనుమడించే విధంగా కేవలము 727 రోజుల్లోనే 11,972 కేసులను పరిష్కరించి వాజ్యదారులకు సంతప్తికరమైన సేవలను అందజేయడం జరిగిందన్నారు. న్యాయం కోసం హైకోర్టును ఆశ్రయించిన వారిని ఎవ్వరినీ నిరుత్సాహపర్చకుండా ఎన్నో గంటల పాటు వారి వేదనలను ఆలకిస్తూ సంతప్తికర స్థాయిలో వారికి తగిన న్యాయాన్ని అందజేయడం జరిగిందన్నారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదములు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కేవలం 727 రోజులే జడ్జిగా విధులు నిర్వహించినప్పటికీ తోటి న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయ వ్యవస్థ అధికారులు, సిబ్బంది చూపిన ప్రేమాభిమానాలు మరువలేనివన్నారు. అడిషనల్ సొలిసిటర్ జనరల్ చల్లా ధనంజయ, అడ్వొకేట్ జనరల్ దమ్మలపాటి శ్రీనివాస్, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.చిదంబరం మాట్లాడుతూ జస్టిస్ కె.మన్మథరావు న్యాయ వ్యవస్థకు ఉత్తమమైన సేవలు అందించారని కొనియాడారు. అత్యంత నిరాడంబరంగా జరిగిన ఈవీడ్కోలు కార్యక్రమంలో పలువురు హైకోర్టు న్యాయ మూర్తులు, అదనపు అడ్వకేట్ జనరల్ ఇ.సాంబశివ ప్రతాప్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్థసారధి,డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పొన్నారావు, పలువురు ఇతర రిజిస్ట్రార్లు,సీనియర్ న్యాయవాదులు,బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు,ఎపి లీగల్ సర్వీసెస్ అథారిటీ,ఎపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు, హై కోర్టు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వేణుగోపాలరావు, ఇతర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు రూ.156 కోట్లు

-మొదటిపేజీ తరువాయి

త్రాగు నీరు, సాగు నీరు, రోడ్లు ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. అందుకనుగుణంగా చర్యలు తీసుకోవడంతోపాటు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తీసుకున్న చర్యలను ఈ సమీక్షా సమావేశంలో పరిశీలించామన్నారు. గిరిజన ప్రాంతాల్లో జరిగే కార్యక్రమాల్లో కూడా ఐసీడీఎస్ కార్యక్రమాలను అనుసంధానం చేస్తున్నామన్నారు. గిరిజన ప్రాంతాల్లో పిల్లలకు మంచి పౌష్టిక ఆహారం అందించేలా చర్యలు చేపట్టామన్నారు. 2,000 అంగన్ వాడీ కేంద్రాలు, 1268 మినీ అంగన్ వాడీ కేంద్రాలు గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్నాయన్నారు. వీటి ద్వారా గర్భిణీలకు, పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. పూరి గుడిసెల్లో ఉన్న వారికి పక్కా ఇళ్లు కట్టించాలి అని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారన్నారు. గ్రామాల్లో 3 సెంట్లు, మున్సిపాల్టీల్లో 2 సెంట్ల స్థలం ఇచ్చి అందులో పక్కా ఇళ్ల నిర్మాణం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాడేరు, శ్రీశైలం ప్రాంతాల్లో ఎక్కువగా గిరిజనులు ఉన్నట్టు గుర్తించామన్నారు. కొందరు గిరిజనులకు ఆధార్, రేషన్ కార్డులు లేవని అలాంటి వారందరికీ ప్రత్యేక డ్రైవ్ పెట్టి ఇప్పించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన అరకు కాఫీ ని ఈ ఏడాది లక్ష ఎకరాల్లో సాగు చేస్తున్నామని, ప్రత్యేకంగా వ్యవసాయం, ఉద్యాన పంటలపై ప్రత్యేక ధష్టి పెట్టామన్నారు. గిరిజన ప్రాంతాల్లో డాక్టర్స్ ను నియామకం చేసినా వారు అక్కడ నివాసం ఉండటం లేదని అక్కడే ఉండేలా నియామకాలు చేసి గిరిజనులకు మెరుగైన వైద్యం అందిస్తామని వెల్లడించారు.

## బ్యాంకింగ్ నుంచి వ్యవసాయంలో...

**మహబూబ్ నగర్ :** నాగర్‌కర్నూలు జిల్లా చారుగొండ మండలం జూపల్లికి చెందిన రైతు రంగప్రసాద్‌కు 70 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. రంగప్రసాద్ తనకున్న వ్యవసాయ భూమిలో మొక్కజొన్న విత్తులు విత్తాడు. అది ఏపుగా పెరిగింది. ఆ విత్తనాలు పక్కనే టొమాటో మొక్కలు కూడా నాటాడు. ఇలా టొమాటో, మొక్కజొన్న తోడూ నీడగా ఎదగసాగాయి. ప్రస్తుతం వేసవి కావడంతో పక్కనే ఏపుగా పెరిగిన మొక్కజొన్న మొక్కలు టొమాటో మొక్కలకు కొండంత అండగా నిలిచాయి. మాడుపగినే ఎండల నుంచి టొమాటో తోటను కాపాడుకోవటానికి రైతు రంగప్రసాద్ ఈ వినూత్న ఉపాయం ఇది. దూరం నుంచి చేసే ఎవరికైనా అది మొక్కజొన్న తోటలాగే కనిపిస్తుంది. కానీ దగ్గరికి వెళ్తే.. చేనంతా పచ్చగా టొమాటో పంట కనిపిస్తుంది.ఇలా వినూత్న పథంలో వ్యవసాయం చేస్తూ అధిక దిగుబడితో మంచి లాభాలు గడిస్తున్న రంగప్రసాద్ గతంలో బ్యాంకింగ్ రంగంలో ఉన్నతోద్యోగిగా పనిచేసేవారట. ఆయన నాలుగేళ్ల క్రితం ఉద్యోగం మనేసి సేంద్రియ వ్యవసాయం ప్రారంభించారు. తనకున్న 70 ఎకరాల పొలంలో ఐఫామ్స్‌ను స్థాపించారు. రకరకాల పండ్ల చెట్లు, కూరగాయలు, నాటుకోళ్లు, మేకలు ఇలా రకరకాల పంటలు పండిస్తున్నారు. అంతేనా.. గచ్చిబౌలిలో సొంతంగా స్టోర్ తెరచి తన పొలంలో పండిన పంటలను నేరుగా వినియోగదారులకు విక్రయిస్తున్నారు.ఎండల దాటికి పంటలన్నీ ఎండిపోతున్న తరుణంలో రంగప్రసాద్ మాత్రం టొమాటో, క్యాబేజీ, బ్రకోలి, లెట్యూస్ వంటి పంటలు సాగుచేస్తున్నారు. అయితే ఆయన పండించే అన్ని పంటల్లోనూ ఉత్తర ? దక్షిణ వరుసలుగా మొక్కజొన్న విత్తులు నాటారు. ఇలా ప్రతి 30 రోజులకోసారి కొత్త కూరగాయల ప్లాట్‌లో మొక్కలు నాటుతూ ఏడాది పొడవునా కూరగాయలు పండిస్తున్నారు. కూరగాయల మొక్కలను నాటేటప్పుడే మొక్కజొన్న విత్తులు కూడా వరుసల మధ్య విత్తుతున్నట్లు ఆయన తెలిపారు. అవసరమైతే మధ్యలో 15 రోజులకోసారి కూడా మొక్కజొన్న విత్తుతామని, అందువల్లనే తన పంట ఎప్పుడు చూసినా రకరకాల ఎత్తుల్లో మొక్కజొన్న మొక్కలు పెరుగుతూ కనిపిస్తాయన్నారు. ఇవి ఏపుగా పెరిగి వాటికి పక్కన ఉన్న కూరగాయ మొక్కలకు నీడను, చల్లదనాన్ని అందిస్తుండటంతో ఎండను తట్టుకొనే శక్తి వస్తోందని అన్నారు. తక్కువ కాలంలో ఏపుగా పెరిగే మొక్కజొన్నతో 3 డిగ్రీల సెల్షియస్ మేరకు పొలంలో ఉష్ణోగ్రత తక్కువగా ఉంటుందని.. ఫలితంగా కూరగాయల మొక్కలు సమృద్ధిగా పంటను అందిస్తాయని, ఇదే తన సృజనాత్మకత అని అంటున్నారు.

## స్లీపర్ సెల్స్‌పై డేగ కన్ను

**హైదరాబాద్ :** ఆపరేషన్ సింధూర్ తర్వాత టెర్రర్ స్లీపర్ సెల్స్ యాక్టీవ్ కాబోతున్నాయా? నిఘా వర్గాల హెచ్చరికలతో స్లీపర్ సెల్స్‌పై ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయా? గత అనుభవాల దృష్ట్యా స్లీపర్ సెల్స్‌పై హైదరాబాద్ పోలీసు యంత్రాంగం డేగ కన్నేస్తోంది. మిస్ వరల్డ్ పోటీలు.. యుద్ధ సంకేతాలతో భాగ్యనగరం పోలీసులను ముఖ్యమంత్రి రేవంత్ అలెర్ట్ చేశారు. ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కొనేలా తెలుగు రాష్ట్రాలు సన్నద్ధమవుతున్నాయిపహల్గామ్ ఉగ్రదాడి తర్వాత దేశంలో మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాలు ఇప్పటికే

# అడ్డగోలు అబార్షన్లు

**నల్గొండ :** నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో ఆర్ఎంపీ క్లినిక్లు, అనుమతి లేని రక్త పరీక్షా కేంద్రాలు.. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుంటున్నాయి. విచ్చలవిడి వైద్యంతో ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.పరిధి దాటి వైద్యం చేస్తున్న కొందరు ఆర్ఎంపీలు పేదల ప్రాణాలు తీస్తున్నారు. ఆర్ఎంపీ బోర్డుతో కొందరు ఇష్టారీతిన వైద్యం చేస్తున్నారు. ప్రాథమిక చికిత్స చేయాల్సిన వారు రోజుల తరబడి వచ్చీరాని వైద్యం చేస్తున్నారు. రోగి ప్రాణాలకే ప్రమాదం వచ్చేలా వ్యవహరిస్తున్నారు.లింగనిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం. ఈ పరీక్షలు నిర్వహించినట్టు తేలితే కఠినశిక్షలు అనుభవించక తప్పదు. అందుకే వైద్యు లు ఈ పరీక్షలు చేయడానికి నిరాకరిస్తుంటారు. పుట్టబోయే బిడ్డ ఆడా..మగా అన్నది తెలుసుకోవడానికి ప్రయత్నించడం కూడా నేరం. ఈ విషయంలో డాక్టర్లు అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తుంటారు. ఎవరు ఎన్ని రకాలుగా ఒత్తిళ్లు తెచ్చినా పుట్టబోయే బిడ్డఆడా మగా అన్నది వెల్లడించరు.కానీ కొందరు అక్రమార్కులైన డాక్టర్లు మాత్రం దీన్నో ఆదాయవనరుగా చూస్తున్నారు. పుట్టబోయేది అమ్మాయి అని తేలితే కమిషన్లకు కక్కుర్తి పడి భ్రూణహత్యలకు పాల్పడుతున్నారు. కొంత మంది వైద్యరంగంలో మాఫి యాగా ఏర్పడి ధనార్జనే ధ్యేయంగా వ్యవహరించారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు సంబంధిత అధికారులు కన్నీళ్లు హడావుడి చేస్తున్నారు. తర్వాత చూసి చూడనట్లు వ్యవహిస్తున్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో హాలియా పట్టణ కేంద్రం లింగ నిర్ధారణకు, అబార్షన్లకు కేరాఫ్‌గా మారింది. ఆస్పత్రులు భ్రూణ హత్యలకు ప్రసిద్ధి చెందాయి. ఇటీవల తిరుమలగిరి సాగర్ ప్రాంతంలోనూ లింగనిర్ధారణ పరీక్షలు ఉన్నాయి. కొంతమంది ఆర్ఎంపీలు మిడియేటర్లుగా ఉంటూ ఈ దందా సాగిస్తున్నారు.అబార్షన్ చేయటానికి ఒక్కొక్కరి నుంచి రూ.25వేలు వసూలు..లింగ నిర్ధారణ పరీక్షలు చేసి..అబార్షన్ సాగర్ నియోజకవర్గ హాలియా పట్టణ కేంద్రం చుట్టుపక్కల ప్రాంతాల్లో ఆర్ఎంపీలు వైద్యులుగా కన్నా కమిషన్ ఏజెంట్లగానే ఎక్కువ సంపాదిస్తున్నారు. ఇక్కడ జరిగే మరో దారుణం.. కొన్నిసార్లు స్కానింగ్లో అమ్మాయన్న విష యం స్పష్టంగా తేలకపోయినాడఅబార్షన్ డబ్బుల కోసం గర్భస్థ శిశువు అమ్మాయే అని చెబుతున్నారు కొందరు వైద్యులు.అబార్షన్ పూర్తయ్యాక అసలు విషయం తెలిసినా తల్లిదండ్రులు ఏం చేయలేక తేలుకు ట్టిన దొంగల్లా ఉండిపోతున్నారు. ఆడపిల్లా? మగపిల్లాడా అని చెప్పటానికి కోడ్ లాంగ్వేజ్..అసలు లింగనిర్ధారణ చేయడం, ఆడపిల్ల అని తేలితే అబార్షన్ చేయడం చట్టవిరుద్ధమని తెలిసినా.. ఆర్ఎంపీల మధ్య వర్తిత్వం లేకుండా వచ్చే గర్భిణులకు లింగనిర్ధారణ పరీక్షలు జరిపినప్పటికీ పుట్టబోయే బిడ్డ ఆడా, మగా అన్నది చెప్పరు.ఆర్ఎంపీ ద్వారా వస్తే మాత్రండపుట్టబోయేది ఎవరో తెలుసుకోవడం చిటికెలో పని. అయితే ఇది చట్టరీత్యా నేరం కాబట్టిడఎవరూ నేరుగా మాట్లాడుకోరు. ఎలాంటి వైద్య పరమైన రసీదులూ ఉండవు. పుట్టబోయేది ఎవరో తెలుసుకునేందుకు డాక్టర్లకు, రోగులకు మధ్య ఓ కోడ్ లాంగ్వేజ్ ఉంటుంది. చిటికెనవేలు చూపిస్తే అబ్బాయని, రెండు వేళ్లు చూపిస్తే పాప అన్నది అక్కడికి వచ్చిన అందరికీ అర్థమవుతుంది.ఆర్ఎంపీలు అనేకమంది ప్రయివేట్ నర్సింగ్ హోమ్లకు కమిషన్ ఏజెంట్లుగా పనిచేస్తూ భారీగా సంపాదిస్తున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు,ఆడపిల్లంటే



చిన్నచూపు, ప్రజల్లో అవగాహనారాహిత్యం వంటివి ఆర్ఎంపీలకు, అక్రమంగా డబ్బులు సంపాదిం చాలనుకునే డాక్టర్లకు వరంగా మారుతున్నాయి. వైద్యారోగ్య శాఖ అధికారులు ప్రైవేటు ఆసుపత్రులపై అరకొర నిఘా వేస్తున్నారునిబంధనలు అతిక్రమించిన ఆసుపత్రి లపై నామమాత్రపు చర్యలు తీసుకుంటున్నారనే ఆరోపణలు ఇప్పుడు బలంగా వినిపిస్తున్నాయి. 'దొరికితేనే దొంగ.. లేకపోతే దొర..' అన్న చందాన ఆసుపత్రి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అక్రమ మార్గం పట్టిన వైద్యులు, సిబ్బంది భ్రూణ హత్యలు చేసి శిశువులను చిదిమేస్తుంటే, ఆ అమానుషాన్ని ఆపాల్సిన వైద్యారోగ్య శాఖ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ముడుపులకు ఆశపడుతున్నారు. దీంతో సామాన్యుల ప్రాణాలు గాలిలో దీపాలవుతున్నాయి. ప్రైవేట్ హాస్పిటల్స్ కాసుల దందాలో భాగం అవుతున్న ఆర్ఎంపీలకు చెక్ పెడితే అక్రమ అబార్షన్ అపడమే కాదు నకిలీ వైద్యుల ఆగడాలను అరికట్టవచ్చంటున్నారు. పల్లెల్లో ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ముందుగా గుర్తొచ్చేది ఆర్ఎంపీ డాక్టర్లే.దేవుళ్లను ఎంతగా నమ్ముతారో అంతకన్నా ఎక్కువగా గ్రామాల్లో ఆర్ఎంపీలను నమ్ముతారు. కుటుంబంలో ఎవరికీ ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ఆర్ఎంపిల దగ్గరకు పరుగెత్తుకుని వెళ్తారు. అయితే ఆ గుడ్డి నమ్మకమే ఆర్ఎంపీ డాక్టర్లకు కాసుల వర్షం కురిపిస్తుండగా కొన్నిసార్లు రోగుల ప్రాణాల మీదకు తెచ్చిపెడుతుంది. పల్లెల్లో ఆర్ఎంపిల క్లినిక్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తుండగా ఓ తెలుగు సిని మాలో చూసినట్లు అర్హత లేని శంకర్ దాదా ఎంబీబీఎస్ డాక్టర్లు ఇంజక్షన్ల దగ్గర నుండి మొదలుకొని సున్తి వంటి చిన్నపాటి ఆపరేషన్లు వరకు ఎంచక్కా చేసేస్తున్నారు. మరికొందరు అదే క్లినిక్‌కు అనుబంధంగా మెడిక ల్ షాప్స్, పాథాలజి లాబ్స్ నిర్వహిస్తూ రోగ నిర్దారణ పరీక్షలు చేసేస్తున్నారు.గ్రామాల లో ఆర్ఎంపీల వద్ద వైద్యం చేయించుకొని రోగం ముదిరిపోయాక డాక్టర్ల దగ్గరికి పరిగెత్తేవారు చాలా మందే ఉన్నారు. అసలు ఆర్ఎంపీల వైద్యంతోనే ప్రాణం మీదికి తెచ్చుకొనే వాళ్లు కూడా ఉన్నారు. దీనికి కారణం జిల్లాలో జనాభాకు తగ్గట్టు వైద్యు లు లేకపోవడమే. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గరి నుంచి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి దాకా అన్ని స్థాయిల్లో సరైన వైద్యం అందుబాటులో లేదు.ఇది నల్లగొండ జిల్లా లో ఆర్ఎంపీలకు కలిసి వచ్చింది. జబ్బు చేశాక దూర ప్రయాణం చేయడానికి ఓపిక లేక కొందరు... ప్రైవేటు ఆస్పత్రులంటే బిల్లులకు జడిసి ఇంకొందరు ఊళ్లలో అందుబా టులో ఉండే ఆర్ఎంపీల దగ్గరే వైద్యం చేయించుకుంటున్నారు. ఇదే అదునుగా వారు రోగుల నుంచి డబ్బులు దండుకుంటున్నారు.పట్టణాల్లో ఉండే ప్రైవేటు, కార్పొరేటు ఆస్పత్రుల యాజమాన్యాలతో.. వైద్యులతో కుమ్మక్కయి ఫలానా ఆస్పత్రికి వెళ్లండ ని రోగులను పంపిస్తున్నారు. ఆర్ఎంపీలు పంపిన రోగి వద్ద నుంచి ఆ ఆస్పత్రులు పరీక్షలు, స్కానింగ్లు అంటూ రూ.వేలకు వేలు గుంజుతున్నాయి. అందులో కొంతమొత్తం వీరికి కమీషన్గా చెల్లిస్తున్నాయి. ఆర్ఎంపీలు, ప్రైవేటు ఆస్పత్రుల వ్యాపారం మూడు పూవులు, ఆరుకాయలుగా సాగుతోంది.పట్టణాల్లో ఆస్పత్రి యాజమాన్యాలు ఓ నలుగురు పీఆర్వోలను నియమించుకుని, ఊరూరా తిరిగి గ్రామాల్లో ఉండే ఆర్ఎంపీలను కలిసి సంబంధాలు పెట్టుకుంటు న్నాయి. రోగులను తమ ఆస్పత్రులకు పంపేలా ఒప్పందం కుదుర్చుకుంటున్నాయి. వీటినే 'రెఫరల్' అంటారు.వీళ్లు పంపే రోగుల నుంచి వసూలు చేసే బిల్లుల్లో 30 నుంచి 40 శాతం ఆర్ఎంపీలకు రెఫరల్ చార్జీలుగా ఆస్పత్రి యాజమాన్యాలు ముట్టజెపుతున్నాయి. ఈ డబ్బుకు అలవాటు పడిన ఆర్ఎంపీలు అవసరం ఉన్నా లేకపోయినా తమ వద్దకు వచ్చే రోగులను పట్టణా ల్లోని ఆస్పత్రులకు పంపించడం మామూలైంది. ఈ మెడికల్ దందాతో సామాన్యులు దగా పడుతున్నారు.

# ముత్తవకుంట్ల నుంచే
# మా ప్రయాణాలు, విజయాలు.. పరిటాల సునీత

- శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో సునీత, శ్రీరామ్
- సొంత ఖర్చులతో విగ్రహాలు ఏర్పాటుకు సహకరించిన పరిటాల కుటుంబం
- పరిటాల రవి దగ్గర నుంచి శ్రీరామ్ వరకు ఈ గ్రామమంటే మాకెంతో ప్రేమ





**అంకుశం న్యూస్ అనంతపురం మే 9:** రాప్తాడు నియోజకవర్గం లోరాజకీయంగా మేము ఏ కార్యక్రమం తలపెట్టినా, విజయాలు చూసినా అది ముత్తవకుంట్ల నుంచే ప్రారంభమవుతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. కనగానపల్లి మండలం ముత్తవకుంట్ల గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ సమేత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఒ?క పండుగ వాతావరణంలో జరిగింది. సునీత, శ్రీరామ్ కు గ్రామస్థులు, ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం విగ్రహప్రతిష్టాపన కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. గ్రామంలో శ్రీ సీతారాముల ఆలయాన్ని నూతనంగా నిర్మించారు. ఇందులో 60లక్షల రూపాయలు దేవాదాయశాఖ నిధులు, మరో 15లక్షలు దాతలు అందించారు. శ్రీ సీతా,రామ,లక్ష్మణ, ఆంజనేయ సమేత విగ్రహాలతో పాటు జయ, విజయుల విగ్రహాల ఏర్పాటుకు పరిటాల కుటుంబం సహకారం అందించింది. విగ్రహ ప్రతిష్టాపన అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ తమకు మొదటి నుంచి ముత్తవకుంట్ల గ్రామం అంటే ఒక ప్రత్యేకమైన అభిమానం అన్నారు. పరిటాల రవి హయాం నుంచి గ్రామంలో ఏ కార్యక్రమం తలపెట్టినా.. మేము ఈ గ్రామం నుంచే ప్రారంభిస్తామన్నారు. అది రవి దగ్గర నుంచి శ్రీరామ్ వరకు కొనసాగుతోందన్నారు. మాకు ఇది సెంటిమెంట్ గా మారిందన్నారు. ఈ గ్రామం నుంచి ఎన్నో విజయాలు చూశామన్నారు. ఇప్పటికే గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్టు చెప్పారు. కొత్తగా విద్యుత్ సబ్ స్టేషన్ కూడా మంజూరు చేయించామని.. భూమి పూజ కూడా చేసినట్టు వివరించారు. ఇంకా పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్లను కూడా త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. మా స్వగ్రామం అంత ఇష్టమైన ఈ గ్రామంలో జరిగిన ఆలయ నిర్మాణంలో మేము భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని పరిటాల సునీత, శ్రీరామ్ అన్నారు...

# రెండు ప్రధాన నగరాలను
# నిర్మించి, అభివృద్ధి చేసిన ఘనత చంద్రన్నది

- ఎంపీ కేశినేని శివనాథ్
- సీసీ కెమెరాల ప్రారంభోత్సవంలో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్





**అంకుశం న్యూస్ విజయవాడ మే 9:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హైదరాబాద్‌లో సైబర్ సీటిని నిర్మాణం చేసి అభివృద్ధి చేసినట్లుగానే నేడు ఆంధ్రప్రదేశ్‌లో అమరావతిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభివృద్ధి చేయనున్నారని విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ స్పష్టం చేశారు.

దేశంలో రెండు ప్రధాన నగరాలను అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికే దక్కుతుందిన్నారు.

తూర్పు నియోజకవర్గ పరిధిలోని, 3వ డివిజన్‌లో శుక్రవారం పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించారు. స్థానికులతో వారు స్వయంగా మాట్లాడి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డివిజన్లోని పలు రోడ్ల నిర్మాణానికి కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన నిర్మాణ పనులను, నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాద్ మాట్లాడుతూ రాజధాని అమరావతి నగరానికి ముఖద్వారం అయిన విజయవాడ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తమతో చెప్పారని తెలిపారు. విజయవాడ నగరం అభివృద్ధి చేయడానికి ఎన్ని వేల కోట్లు అయినా మంజూరు చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పారన్నారు. నగరంలో ఏవిధమైన నిర్మాణాలు చేయాలనే విషయాలను అధికారులు, ప్రజాప్రతినిధులు చర్చించుకుని డీపీఆర్ సిద్ధం చేసుకుని వస్తే అందుకు అవసరమైన నిధులను తాను మంజూరు చేస్తానని సీఎం చెప్పారని తెలిపారు. అధికారులతో ప్రజాప్రతినిధులందరం సమావేశం అయ్యామని, అధికారులందరూ డీపీఆర్ సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారని వెల్లడించారు. త్వరలోనే డీపీఆర్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళతామని చెప్పారు. అమరావతిలో ప్రస్తుతం 15 వేల మంది కార్మికులు పనులు చేస్తున్నారని, మరో రెండు నెలల వ్యవధిలో 30 వేల మంది కార్మికులు ఒకే సారి అమరావతిలో పనులు చేస్తారని చెప్పారు. 30 వేల మందితో అమరావతిలో పనులు చేయడం కూడా ఒక రికార్డు అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే అమరావతి నిర్మాణం పూర్తి అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బొప్పన భవకుమార్, తుమాటి ప్రేమ్‌నాథ్, గద్దె క్రాంతికుమార్, కార్పోరేటర్లు ముమ్మనేని ప్రసాద్, దేవినేని అపర్ణ, జాస్తి సాంబశివరావు, తాడి బాబూరావు, గద్దె రమేష్, తాడి సుబ్బారావు, నారాయణరావు, సీతారామయ్య, రాజనాల సురేష్, కృష్ణప్రసాద్, యలమంచిలి యలమందరావు, గుళ్ళపల్లి నారాయణరావు, గుత్తికొండ కృష్ణమోహన్, బండి కోమలి, కార్పోరేషన్ ఈఈ సామ్రాజ్యం, ఏఈ.దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## 10 వతేది ధర్మవరం శ్రీ లక్ష్మి చెన్న కేశవ స్వామి వారి రథోత్సవం!



**అంకుశం న్యూస్ ధర్మవరం మే 9:** ధర్మవరం పట్టణంలో శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి రథోత్సవాన్ని పురస్కరించుకొని 10/05/2025 శనివారం రోజున ఉదయం 10 గంటలకు ధర్మవరం పట్టణంలో జరుగు రథోత్సవానికి ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ గౌరవనీయులు పరిటాలశ్రీరామ్ రేపు ఉదయం 10 గంటలకు ఎన్టీఆర్ సర్కిల్ వద్దకు విచ్చేయుచున్నారు కావున ఈ కార్యక్రమమును జయప్రదం చేయుటకు ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, ధర్మవరం పట్టణ మరియు రూరల్ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ,మండల, పట్టణ కమిటీల నాయకులు,క్లస్టర్ ఇంచార్జిలు,యూనిట్ ఇన్చార్జులు,సెక్షన్ ఇన్చార్జులు వార్డు గ్రామ కమిటీల అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు తెలుగు యువత,తెలుగు మహిళ,ఐటీడీపీ, టిఎన్ఎస్ఎఫ్, టిఎన్టియుసి అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు %చీదీఖ%, ఎన్టీఆర్ అభిమాన సంఘాల నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు రేపు ఉదయం10:00 గంటలకు ఎన్టీఆర్ సర్కిల్ వద్దకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.

# అమరుడైన తెలుగు
# జవాన్ మురళీనాయక్ కు మా జోహార్లు.





పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

**అంకుశం న్యూస్ పుట్టపర్తి మే 9:** పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్ధంలో సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజవర్గం గోరంట్ల మండలం గడ్డంతండా పంచాయతీ కల్లితండా కు చెందిన 2022 లో అగ్నివీర్ జవాన్ గా చేరిన మురళీ నాయక్ ఈరోజు దేశ రక్షంలో వీర మరణం పొందడం తీవ్ర వేదనను కలిగించినట్లు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. దేశ రక్షణ కోసం ప్రాణాలు విడిచిన మురళీ నాయక్ వీర మరణం తెలుగు ప్రజలకే కాక యావత్ దేశ ప్రజలందరికీ స్ఫూర్తి దాయకం అన్నారు.భారత్ ,పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈరోజు తెల్లవారుజామున జమ్మూ కాశ్మీర్ ప్రాంతంలో పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో మన వీర జవాన్ ఏపి రాష్ట్రానికి చెందిన సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండాకు చెందిన మురళీ నాయక్ ప్రదర్శించిన ధైర్యసాహసాలకు భారతీయులందరి తరపున ,పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి తల్లితండ్రులకు ఎమ్మెల్యే సెల్యూట్ చేశారు. మృతి చెందిన సైనికుడి మురళీ తల్లిదండ్రులకు యావత్ భారత ప్రజలంతా అండగా నిలవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఆ కుటుంబానికి ఏపి ప్రభుత్వం అండగా ఉండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వీర జవాన్ మురళి నాయక్ కుటుంబ సభ్యులతో కూడా ఫోన్ ద్వారా మాట్లాడి ప్రగాఢ సానుభూతిని తెలియజేసినట్లు తెలిపారు

## కాంగ్రెస్ పార్టీ లో షర్మిల ఆధ్వర్యంలో చేరిన తుంపర్తి పరమేష్



**అంకుశం న్యూస్ ధర్మవరం మే 9:** ధర్మవరం మండలం తుంపర్తికి చెందిన ఏపీ ఎంఆర్పిఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ తుంపర్తి పరమేష్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తుంపర్తి పరమేష్ గత కొన్ని సంవత్సరాలుగా ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణకు అనుచరుడిగా కొనసాగుతున్నారు. ధర్మవరం మాజీ ఎమ్మెల్యే సానే చెన్నారెడ్డి కుమార్తె రాప్తాడు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సానే ఉమారాణి ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ధర్మవరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పురోగతికి తన వంతు కృషి చేస్తానని తుంపర్తి పరమేష్ అన్నారు.

## అనాధ ఆశ్రమం లో అన్నదానం



**అంకుశం న్యూస్ ధర్మవరం మే 9:** ధర్మవరం సమీపంలో బద్ధళాపురం గ్రామానికి చెందిన కొండపల్లి పోతన్న జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు శుక్రవారం గొట్లూరు అనాధ ఆశ్రమం లో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో భారతి, చంద్ర శేఖర్, ప్రేమ్ చంద్, వేదాన్స్, శివా నంద తదితరులు పాల్గొన్నారు.. పోతన్న కు ఘనంగా నివాళులు అర్పించారు.

## సరిహద్దుల్లో ప్రాణాలర్పించిన
## అమర వీరుడు మురళీ నాయిక్.

- పాకిస్తాన్ తో యుద్ధంలో సత్యసాయి జిల్లాకు చెందిన సైనికుడు మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడం బాధాకరం..
- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్




**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, మే 9:** సరిహద్దుల్లో మురళీ నాయిక్ ప్రదర్శించిన ధైర్య సాహసాలు దేశానికే కాక రాష్ట్ర ప్రజలందరికీ స్ఫూర్తిదాయకం అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని ... వీరజవాన్ మురళీ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయసారధి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .... దేశ రక్షణలో భాగంగా జరిగిన పోరాటంలో రాష్ట్రానికి చెందిన వీరజవాన్ మురళీ నాయక్ వీరమరణం పొందారు. ఆయన ఆత్మకు శాంతి...మురళీ నాయిక్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారుదేశం కోసం తన ప్రాణాలను అర్పించిన యువ జవాను మురళీ నాయక్ పేరు చరిత్రపుటల్లో చిరస్మరణీయమైనదిగా నిలిచిపోతుంది.దేశ రక్షణలో ఆయన చూపిన ధైర్యసాహసాలు, పోరాట పటిమకు యావత్ దేశం గర్విస్తోంది తెలిపారు. కొంత సమయం మౌనం పాటించారు.. ఈ కార్యక్రమంలో జిల్లాలను ఉన్నతాధికారులుకలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## ఆర్మీ అధికారులం అంటూ..
## విరాళాలు ఇవ్వాలని సైబర్ నేరగాళ్ల సందేశాలు..

ప్రభుత్వం, ఆర్మీ అధికారులు, సైనికులు ఎవరూ విరాళాలు అడగరు.

ఇలాంటి సందేశాలు వస్తే నమ్మి మోసపోవద్దు..

అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు



**అంకుశం న్యూస్ రాయచోటి, మే 9:** ఆర్మీకి విరాళాలు ఇవ్వాలంటూ సైబర్ నెరగాళ్లు పంపుతున్న సందేశాల గురించి జిల్లా ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయుడు జిల్లా ప్రజలను హెచ్చరించారు. బార్డర్లో ఇండియన్ ఆర్మీ శత్రుదేశ మిసైళ్లను కూలుస్తుంటే సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఉద్రిక్త పరిస్థితులను అదునుగా తీసుకొని సైబర్ నేరగాళ్లు కొత్త మోసానికి తెరలేపినట్లు, ఆర్మీ అధికారులం అంటూ.. సైనికులకు ఆర్థిక సహాయం చేయాలని సందేశాలు పంపుతూ దొరికినంత దోచుకుంటారని, ప్రభుత్వం, ఆర్మీ అధికారులు, సైనికులు ఎవరూ విరాళాలు అడగరని, ఎవరు కూడా ఎటువంటి లింక్ లను టచ్ చేయవద్దని, అలాగే "ఏపీకె" ఫైల్స్ ఓపెన్ చేయవద్దని, గుర్తు తెలియని నెంబర్లనుండి ఫోన్ కాల్ వచ్చినా, సందేశం వచ్చినా, ఎట్టి పరిస్థితుల్లో స్పందించవద్దని, ఇలాంటి సందేశాలు నమ్మి, యూపీఐ మాద్యమాల ద్వారా డబ్బులు పంపించవద్దని, జిల్లా ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయుడు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చేతులు
## మీదుగా పార్టీ వ్యవస్థాపక సభ్యుడు విగ్రహ ఆవిష్కరణ






**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 09:** అనపర్తి నియోజకవర్గం రంగంపేట మండలం దొడ్డిగుంట గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకసభ్యులు,మాజీ శాసనసభ్యులు స్వర్గీయ శ్రీ నల్లమిల్లి మూలారెడ్డి జయంతి సందర్భంగా వారి విగ్రహ ఆవిష్కరణ చేసి,కేక్ కట్ చేసి విగ్రహానికి నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్,అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,మాజీ ఉప ముఖ్యమంత్రి, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప, మాజీ మంత్రివర్యులు చిక్కాల రామచంద్రరావు, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు,శాసనమండలి మాజీ వైస్ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, అనపర్తి నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు,అనపర్తి నియోజకవర్గం బిజెపి కన్వీనర్ శివరామకృష్ణం రాజు,కుడా ఛైర్మన్ తుమ్మల బాబు, గూడా మాజీ ఛైర్మన్ గన్ని కృష్ణ, తూర్పు డెల్టా చైర్మన్ సునీల్, యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి,కూటమి నాయకులు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం నాయకులు, తెలుగు మహిళలు,దొడ్డిగుంట గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# ఎస్వీయూలో నల్లాని రాజేశ్వరికి ఘనసత్కారం


**అంకుశం న్యూస్ తిరుపతి మే 9 :** ప్రముఖ విద్యావేత్త, సామాజికవేత్త, కాలమిస్ట్ నల్లాని రాజేశ్వరికి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఘన సత్కారం జరిగింది. ప్రజా కళావేదిక, ఎస్వీయూ విద్యార్థుల సంక్షేమం, సాంస్కృతిక వ్యవహారాల డైరెక్టరేట్ సంయుక్త ఆధ్వర్యంలో "మన పల్లె జానపదం జాతర" కార్యక్రమం సేనేట్ హాల్లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన నల్లాని రాజేశ్వరి తనదైన శైలిలో ప్రసంగించి ఆకట్టుకున్నారు. తొలుత విసి ప్రొఫెసర్ అప్పారావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. భూపతి నాయుడు, ప్రముఖ రచయిత డాక్టర్ వి.ఆర్ రాసాని, ప్రముఖ సామాజికవేత్త, కాలమిస్ట్, కేంద్ర ప్రభుత్వ 'రాజ్యమహిళా సమ్మాన్' అవార్డు గ్రహీత నల్లాని రాజేశ్వరి, ప్రజా కళావేదిక చైర్మన్ అరవ జయపాల్ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు అరవ జయపాల్ అధ్యక్షత వహించగా విసి అప్పారావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాతపూర్వక రూపం లేని జానపద సాహిత్యం, మౌఖికంగా ఒక తరం నుండి మరో తరానికి అందిందన్నారు. ఒక సమాజం యొక్క సంస్కృతి, ఆచారాలు, నమ్మకాలు, విలువలను ప్రతిబింబిస్తుందన్నారు. ప్రజల జీవన అనుభవాలు, కష్టాలు, ఆనందాలు, వారి రోజువారీ జీవితాలను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. సమకాలీనమైన విషయాలను, ప్రజల ఆలోచనలు, భావనలు, సంఘటనలను కూడా ప్రతిబింబిస్తుందన్నారు. ప్రత్యేక అతిథి ప్రముఖ కాలమిస్ట్ నల్లాని రాజేశ్వరి మాట్లాడుతూ, మౌఖిక సంప్రదాయాలను కాపాడటానికి, భవిష్యత్తు తరాలకు అందించడానికి ప్రజా కళావేదిక కృషి సహాయపడుతుందన్నారు.




జానపద గేయాలు, నృత్యాలు, ఇతర కళా రూపాలు భాగమే నన్నారు. సమకాలీనమైన విషయాలను, ప్రజల ఆలోచనలు, భావనలు, సంఘటనలను కూడా ప్రతిబింబిస్తుందన్నారు. జానపద సాహిత్యం స్థానిక భాష, యాసలో ఉంటుందని,ఇది ఆ ప్రాంతం యొక్క ప్రత్యేకతను తెలియజేస్తుందని వివరించారు. తొలి రోజు దాదాపు 100 మంది కళాకారులు తమ గళాలను వినిపించారు. ఉదయం నుంచి సాయంత్రం దాకా ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గాయకులు తమదైన శైలిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ యూనివర్సిటీ కల్చరల్ అఫైర్స్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్, విశ్రాంత ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. పద్మిణి, తెలుగు శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆదిశేషయ్య, ప్రముఖ కవి సురేంద్ర రొడ్డ, ఏపీ గ్రంథాలయ పరిషత్ పూర్వ సభ్యులు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ సీనియర్ లైబ్రేరియన్ డాక్టర్ కె నటరాజ నాయుడు, పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా తిరుపతి ఛాప్టర్ అధ్యక్షులు డా. జి.ఎస్. ప్రసాద్, ప్రముఖ కవయిత్రి రుయా ఆసుపత్రి సర్జన్ డాక్టర్ రోజా రమణి, ప్రజా కళావేదిక ప్రతినిధులు రావిళ్ళ రజని, బెజవాడ నాగమణి, సీనియర్ జానపద కళాకారులు సోము ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్ ని
# కలిసిన మాజీ శాసనసభ్యులు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి







- ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలపై ఆర్డీటీ కార్యాలయంలో ఆరా తీశారు..
- ఆర్డీటీ ఎప్సీఆర్ఏ ఖాతాను కేంద్రం నిలుపుదల చేయడాన్ని అన్ని వర్గాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.
- విదేశీ నిధుల ఖాతాను సీజ్ చేయడం సమంజసం కాదన్నారు..

**అంకుశం న్యూస్ అనంతపురం మే 9:** రాష్ట్రంలో గత 55 సంవత్సరాలకు పైగా బడుగు బలహీన వర్గాలు దళితుల సంక్షేమమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల సమస్యగా పేరు ఉన్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ఆర్డీటీ సంస్థకు విదేశీ నిధులు ఆగిపోయిన అంశం నేపథ్యంలో రాప్తాడు మాజీ శాసనసభ్యులు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆ సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్ ను కలిశారు. రాప్తాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన ఆర్డీటీ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ మాంఛో ఫెర్రర్ ని కలిసి ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్.సి.ఆర్.ఏ) రెన్యూవల్ కాకపోవడంపై చర్చించారు. గత 3 సంవత్సరాలుగా జరుగుతున్న పరిణామాలంటిని తెలుసుకున్నారు. ఆర్డీటీలో ఇప్పటి వరకు నిధులు లేని కారణంగా ఆగుతున్న సేవా కార్యక్రమాలు గురించి ఆరా తీశారు. ఆర్డీటీ సంస్థ జిల్లాకు ఒక వరం లాంటిందని పేదరిక నిర్మూలనకు ఐదు దశాబ్దాలుగా ట్రస్టు అలుపెరగకుండా సేవలు అందిస్తోందని గుర్తుచేశారు. ఎంతోమంది పేద విద్యార్థుల ఉన్నత చదువుకు పునాది వేసిన సంస్థగా దేశమంతా గుర్తింపు పొందిందని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు....

# ఆర్టీటీ కోసం పోరాటాలకు సిద్ధం







### ఐదో రోజు రిలే దీక్షలో మాజీ మంత్రి శైలజా నాథ్

**అంకుశం న్యూస్ అనంతపురం మే 9:** గత ఐదు దశాబ్దాలకు పైగా అనంతపురం జిల్లాలో దళితులు బడుగు బలహీన వర్గాలు పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలను ప్రవేశపెట్టి పేదల సమస్త గా పేరు ఉన్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ఆర్డీటీ అడ్డంకులు తొలగి పోవాలంటే ప్రజల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని మాజీ మంత్రి సాకే శైలజా నాథ్ అన్నారు.ఆర్టీటీకి విదేశాల నుండి వస్తున్న నిధులను ఆపడాన్ని వ్యతిరేకిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు అఖిలపక్ష కమిటీ జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ఐదో రోజుకు చేరుకున్నాయి.దీక్షలకు బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు అంజి అధ్యక్షతన జరిగింది.ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ మాట్లాడుతూ.. ఆర్టీటీ గొప్ప లక్ష్యంతో ఏర్పడిందని సేవా, సహాయ దృక్పథంలో అనేకమంది ఉన్నత స్థానాలకు చేరుకున్నారన్నారు.ముఖ్యంగా విద్యా,వైద్యానికి పెద్దపీట వేస్తూ పేదలను ఆదుకోవడంలో గొప్పగా కృషిచేసిన ఆర్టీటీ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ను ఎప్పటికీ మర్చిపోలేమన్నారు.కేంద్ర ప్రభుత్వం విదేశీ నిధులను ఆపకుండా ఆపకుండా చూడాలని ఎఫ్ సి ఆర్ ఏ వెంటనే రెన్యువల్ అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా ఏర్పడితే పట్టణ,నగర ప్రాంతాల్లో కూడా తీసిపోకుండా అభివృద్ధి పరచడం గొప్ప విషయమన్నారు.ఆర్టీటీపై కేంద్ర ప్రభుత్వ ఆంక్షలు,అడ్డంకులు తొలగి పోవాలంటే కూటమి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు ఢిల్లీ స్థాయిలో ముందుకు వస్తే తప్ప పరిష్కారం కాదన్నారు. ఐఎఫ్ టియూ జిల్లా కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ.. పేదలకు సాయం చేస్తున్న ఆర్టీటీకు పెద్దల ముప్పు పొంచి ఉన్నదని మతం రంగు పులిమి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయకపోవడం దారుణమన్నారు. అఖిలపక్ష కమిటీ జేఏసీ కన్వీనర్ సాకే హరి మాట్లాడుతూ.. ఆర్టీటీని కాపాడుకోవడానికి చేపడుతున్న దీక్షలకు రోజురోజుకు ఆదరణ పెరుగుతోందని అనుకున్నది సాధించేవరకు పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదన్నారు.వైయస్సార్సీపి వెన్నపూస రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ.. అనంతలో ఆర్టీటీ లేకపోతే మెజార్టీ ప్రజల జీవన విధానం అంధకారంలో ఉండేదని సేవ్ ఆర్టీటీ కోసం మా సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.ఏపిటిఎఫ్ నాయకులు సంఘీభావం తెలిపారు.కార్యక్రమంలో డిస్కవరీ అనిల్.చామలూరు రాజగోపాల్. అరుణక్క. బికేఎస్ ఆనంద్.కట్టుబడి తనీషా.నాగేంద్ర,మల్లీ, దాసరి ఆదినారాయణ.సుగామంచి శ్రీనివాసులు.ఓబులేసు.వరికూటి కాటమయ్య.ప్రభాకర్. ఆదాం.రామకృష్ణ రాకెట్ల సూర్యనారాయణ.రాము.సాకే గోవర్ధన్. నాగరాజు.రాజు.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## హసన్ బాద సర్పంచ్ ఆద్వర్యంలో భారత సైన్యానికి సంఘీభావం

**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 09:** రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో భారత సైన్యానికి సంఘీభావం తెలియజేస్తూ, ఆపరేషన్ సింధూర్ సెల్యూట్ చేస్తూ, జయహో భారత్, పాకిస్తాన్ ఉగ్రవాదులు నశించాలని అని నినాదాలు చేస్తూ గ్రామ వీధులలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కాశ్మీర్ పహల్గామాలో పాకిస్తాన్ ఉగ్రవాదుల చేసిన దాడులకు ప్రతీకారంగా మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు మహిళా ఆర్మీ నాయకత్వంలో చేసిన ఆపరేషన్ సింధూర్ విజయవంతమై పాకిస్తాన్ ఉగ్రవాదుల శిబిరాలను ధ్వసం చేసి ఉగ్రవాదులను అంతం చేసిన మహిళా ఆర్మీ నాయకత్వాన్నీ అభినందించారు.అదేవిధంగా మన భారత త్రిదళాల క్షేమాన్ని కోరుతూ భగవంతుణ్ణి ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో వి ఆర్ ఓ నరహరశెట్టి సర్తిబాబాబు, సచివాలయం, డ్వాక్రా, రెవిన్యూ సిబ్బంది, ఉపాధి హామీ కార్మికులు, గ్రామ ప్రజలు ,యువత తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం-ఎమ్మెల్యే వేగుళ్ళ



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 09:** ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యముగా కూటమి ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శుక్రవారం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంను ఆయన నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతీ శుక్రవారం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంను నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ప్రతీ అర్జీని ఆయన శ్రద్ధగా పరిశీలించి సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుని సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## కన్నులపండుగగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య కల్యాణం

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 09:** అనపర్తి నల్లకాలువ వంతెన వద్ద కొలువై వున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య కల్యాణ మహోత్సవం గురువారం కన్నుల పండుగగా జరిగింది. కళ్యాణ కర్తలుగా కొవ్వూరి నర్సిరెడ్డి మణిమాల దంపతులు, వారి కుమారులు,



కోడళ్ళు ప్రదీప్ కుమార్ రెడ్డి, సుధారాణి, సందీప్ కుమార్ రెడ్డి,సూర్య ప్రవజరెడ్డి మనవళు అద్విక్ రెడ్డిలు వ్యవహరించారు. కళ్యాణ బ్రహ్మలుగా శ్రీనివాస్,రఘు, సురేష్ లు వేడుకలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, ట్రావెలింగ్ బాయ్స్ ఆద్వర్యంలో జరిగిన స్వామి వారి కళ్యాణ వేడుకలు తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

## అనంతపురం
## ప్రభుత్వాసుపత్రిని 1200పడకలకు పెంచండి

ముఖ్యమంత్రి చంద్రబాబుకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి

సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు





**అంకుశం న్యూస్ అనంతపురం మే 9:** 560పడకల సామర్థ్యంతో ఉన్న అనంతపురం సర్వజనాసుపత్రిని 12వందల పడకలకు పెంచాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను పరిశీలించేందుకు ముఖ్యమంత్రి జిల్లాకు రాగా ఛాయాపురం హెలిప్యాడ్ వద్ద సహచర ఎమ్మెల్యేలతో కలిసి దగ్గుపాటి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రులు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా సర్వజనాసుపత్రిలో గత కొన్ని రోజులుగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం సర్వజనాసుపత్రి కేవలం 560పడకల సామర్థ్యం మాత్రమే ఉందన్నారు. అయితే ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి వచ్చే రోగుల సంఖ్య క్రమంగా పెరుగుతోందన్నారు. ఇప్పటికే 2వేల నుంచి 2200మంది ఔట్ పేషెంట్లు, 11వందల పేషెంట్లు వస్తున్నారన్నారు. ప్రస్తుతం ఉన్న బడ్జెట్ లో మందులు, సర్జికల్ పరికరాలు, ఆక్సిజన్ ఇతర వాటికే సరిపడటం లేదన్నారు. దీనికి తోడు 200పడకల సామర్థ్యం ఉన్న సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రి, క్యాన్సర్ ఆసుపత్రుల నిర్వహణ భారం కూడా సర్వజనాసుపత్రిపై కూడా పడిందన్నారు. ఇటీవల ఆర్డీటీ ఆసుపత్రుల సేవలకు కూడా అంతరాయం ఏర్పడిందన్నారు. దీని వలన ప్రభుత్వాసుపత్రిపై అదనపు భారం పడుతోందన్నారు. రోగుల సంఖ్య భారీగా పెరిగిందన్నారు. అందుకే జిల్లా ఆసుపత్రిని 1200పడకలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా బడ్జెట్ కూడా మాత్రమే పెంచాలని ముఖ్యమంత్రిని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారని.. త్వరలోనే జిల్లా ప్రభుత్వాసుపత్రిని 1200పడకలకు విస్తరిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## మే 10, 11వ తేదీలలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ 295వ జయంతి ఉత్సవాలు

**అంకుశం న్యూస్ తిరుపతి మే 9:** మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ 295వ జయంతి ఉత్సవాలను మే 10, 11వ తేదీల్లో తిరుపతి, తరిగొండలో వైభవంగా నిర్వహించనున్నారు. తిరుపతిలో..మే 10, 11వ తేదీల్లో తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో ఉదయం 10 గంటలకు సాహితి సదస్సు నిర్వహించనున్నారు. సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు భక్తి సంగీత కార్యక్రమాలు జరుగనున్నాయి. మే 11వ తేది ఉదయం 9 గంటలకు తిరుపతి ఎం.ఆర్.పల్లి సర్కిల్ వద్ద ఉన్న మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ విగ్రహానికి పుష్పాంజలి సమర్పిస్తారు. తరిగొండలో...మే 11వ తేది తరిగొండ శ్రీలక్ష్మీనృసింహస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం, ఆలయ ప్రాంగణంలో శ్రీ తరిగొండ వెంగమాంబకు పుష్పాంజలి, సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులతో గోష్టి గానం, హరికథ నిర్వహిస్తారు.